**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:262 | శుక్రవారం ఏప్రిల్ 24, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 'వాట్సప్ యూనివర్సిటీ' సమాచారం తీసుకోం: సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



'శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష' కేసులో గురువారం మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రముఖ రచయితలు, మేధావులు అభిప్రాయాలను గౌరవిస్తామని.. వాట్సప్ యూనివర్సిటీ ప్రచారాన్ని మాత్రం అంగీకరించలేమని పేర్కొంది.
"జ్ఞానంతో కూడిన వివరణ ఎక్కడి నుంచి వచ్చినా దానిని స్వాగతించాలి" అని సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ ఒక కథనాన్ని చూపిస్తూ వాదించారు.

2లో..

# మే 4న బెంగాల్‌లో స్వీట్లు పంచుతాం: మోదీ



పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. "గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝూల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝూల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలింది" అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ప్రజలే దేవుళ్లుగా నిర్ణయాలు తీసుకోండి
ఇదిలా ఉండగా, బెంగాల్‌లో మొదటి విడత ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు కావాలని మోదీ ఓటర్లకు పిలుపునిచ్చారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు.

# భాజపా సర్కార్ వస్తే..

## బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు: అమిత్ షా



బాలాగఢ్: పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా (ూఎఫ్ రాష్ట్రపుప్త) విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు.

2లో..

- **చొరబాటుదారుల వల్ల స్థానిక యువతకు దక్కాల్సిన ఉద్యోగాలు, పేదలకు అందాల్సిన రేషన్ కనుమరుగవుతున్నాయని పేర్కొన్నారు.**
- **భాజపా అధికారంలోకి వస్తే ఒక్క చొరబాటుదారుడు కూడా రాష్ట్రంలోకి అడుగుపెట్టలేరని, ఇప్పటికే ఉన్న అక్రమ వలసదారులను బయటకు పంపుతామని ధీమా వ్యక్తం చేశారు.**
- **ఈసారి బెంగాల్‌లో భాజపా పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని జోస్యం చెప్పారు.**
- **"మే 5న దీదీ (మమతా బెనర్జీ) ఆట ముగుస్తుంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.**

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు భాజపా పూర్తి మద్దతు: కిషన్‌రెడ్డి



2లో..

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

## కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు

- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి



ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

వివరాలు 2 లో..

# చంపు.. దాచుకో.. దోచుకో..

## ఇదే వైకాపా సిద్ధాంతం: మంత్రి సంధ్యారాణి



అమరావతి: ఎవరినైనా చంపు.. దోచుకో.. దాచుకో అనేదే వైకాపా సిద్ధాంతమని మంత్రి సంధ్యారాణి అన్నారు. జగన్ అండ ఉందనే సుబ్రహ్మణ్యంను హత్య చేసి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారని ఆక్షేపించారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సాక్షులు చనిపోతున్నట్లే.. సుబ్రహ్మణ్యం కేసులోనూ చేద్దామనుకున్నారని విమర్శించారు. సొంత చిన్నాన్నను చంపించిన వారికి సాక్షులను చంపించడం పెద్ద విషయమా?అని వ్యాఖ్యానించారు.

2లో..

## మహిళా హక్కులను విపక్షాలు కాలరాయలేవు:



2లో..

విజయవాడ: కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ.. మహిళా హక్కులను అవి కాలరాయలేవని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ విపక్షాలు ఇటీవల పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రధాని మోదీ హయాంలోనే మరోసారి బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.
"2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే సదుద్దేశంతో ఇటీవల బిల్లు ప్రవేశపెట్టాం.

## పెద్ద దస్తగిరి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు?: భూమిరెడ్డి



అమరావతి: కడపలో సొంత పార్టీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్యకు గురైతే.. మూడు రోజులుగా పులివెందులలోనే ఉన్న జగన్ ఆయన కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

2లో..


## ఆర్టీసీ కార్మికులు ప్రేరేపిత శక్తులకు బలికావొద్దు: శ్రీధర్‌బాబు



హైదరాబాద్: ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించాలని, సమ్మె విరమించాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందన్నారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని తెలిపారు. క్షణికావేశంతో కొత్త సమస్యలు వస్తాయన్నారు. ఆర్టీసీ సమ్మెపై మంత్రుల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలికావొద్దని, కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్మిక సంఘాలు వెంటనే చర్చలకు ముందుకు రావాలని సూచించారు.ఆర్టీసీ సమస్యలపై మంత్రిమండలిలో చర్చించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పూర్తి సానుకూలతతో ఉన్నట్లు చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులతో ఉద్యోగ భద్రతకు ముప్పులేదన్నారు. కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.

2లో..

## రాహుల్ గాంధీతో టీపీసీసీ చీఫ్ భేటీ.. రాష్ట్ర రాజకీయాలపై చర్చ



దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు.
అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు.తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్లేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అంతకుమందు వి.హనుమంతరావు, రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ కూడా రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు.

# సారపాకలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ --

# 84 కేంద్రాలకు డిజిటల్ బలోపేతం.

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.

మండల వ్యాప్తంగా ఉన్న 84 అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు ఈ స్మార్ట్ ఫోన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయవచ్చని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో డిజిటల్ సాంకేతికత వినియోగం పెరిగి, పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు అందే సేవలు మరింత పారదర్శకంగా మారుతాయని పేర్కొన్నారు.అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.మండలంలో ఇప్పటికే పలు అంగన్వాడీ భవనాలు నిర్మించామని, నూతనంగా ఐటీసీ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల ద్వారా సారపాకలో మరో 4 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ టీ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, మండల హౌసింగ్ శాఖ ఏఈ ఉదయ్ కిరణ్, స్థానిక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా కార్యదర్శి వారాల వేణు,ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, సర్పంచులు మంద నాగరాజు, మంగమ్మ, పోతునూరి సూరమ్మ, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పంచాయతీ ఈవో మహేష్, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, ఇంగువ రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, భజన ప్రసాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుబుకు రాము, నాగినేని ప్రోలు గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షుడు ఎడమ కంటి పిచ్చిరెడ్డి , తిరుపతి చంటి,కాటం వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంకమల్లారంలో ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ డార్మిటరి ప్రారంభం






**-- బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలం లంకమల్లారంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్ సొసైటీ పరిధిలోని అప్గ్రేడ్ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్)లో రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన డార్మిటరి బ్లాక్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు.

అలాగే, కళాశాల పరిసర ప్రాంతంలో రూ. 1 కోటి అంచనా వ్యయంతో నిర్మించబడనున్న బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యార్థినులు మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంతంలో విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విద్యాలయంలో ఘనంగా 31వ వార్షికోత్సవ వేడుకలు

- **ముఖ్య అతిథిగా సి.ఐ పులి రమేష్ హాజరు**
- **విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 23(జనసముద్రం)**






హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఉన్న విజ్ఞాన్ విద్యాలయం లో 31వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సి.ఐ పులి రమేష్ హాజరై కార్యక్రమాన్ని శోభాయమానంగా చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు---నృత్యాలు, పాటలు, నాటికలు---ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లల ప్రతిభను అభినందించారు.ముఖ్య అతిథి పులి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుల్లోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనడం ఎంతో అవసరమని సూచించారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.నడిపెల్లి, ప్రభాకర్ రావు, రాధ, సుధీర్ రావు–గీతా, షెహనాజ్, రాణి, శ్వేతా, అసిఫ తదితరులు తమ సహకారం అందించారు.అలాగే డ్యాన్స్ మాస్టర్ నవీన్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు.మొత్తం కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిండిన పండుగలా సాగి, గ్రామంలో విద్యా మరియు సాంస్కృతిక అభివృద్ధికి ఈ వేడుకలు ఒక మంచి వేదికగా నిలిచాయి.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం -- ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం

- **గాయపడిన ఆర్టీసీ డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించాలి**
- **చికిత్స ఖర్చును ప్రభుత్వం భరించాలి**
- **కార్మికుల పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలి**
- **కార్మిక సంఘాలతో వెంటనే చర్చలు జరపాలి**
- **మండల బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 23(జనసముద్రం)**

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలనుపరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మండిపడ్డారు.నర్సంపేటలో ఒక ఆర్టీసీ డ్రైవర్ తన న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం దారుణమని పేర్కొన్నారు.ఈ ఘటనకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. కార్మికులు నిరసనలు చేపడుతున్నప్పటికీ చర్చలకు పిలవకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# రెడ్డీస్ కళ్యాణ మండపం శంకుస్థాపన...

- **ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్ తోగ్గుడెం రోడ్ వద్ద నిర్మించబడనున్న రెడ్డీస్ కళ్యాణ మండపంకు గురువారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి దిశగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని, కళ్యాణ మండపం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి వేదిక లభిస్తుందని పేర్కొన్నారు. సమాఖ్య సభ్యులను అభినందిస్తూ, భవనం నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమాజ ఐక్యతకు, సామూహిక కార్యక్రమాలకు ఈ కళ్యాణ మండపం ఒక కేంద్రంగా నిలుస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సదుపాయాలతో నిర్మించాలని ఆకాంక్షించారు. రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య చేపట్టిన ఈ శుభకార్యాన్ని అభినందిస్తూ, నిర్మాణ పనులకు తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, సమాఖ్య ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ కు స్వాగతం పలికిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం గురువారం మొదటిసారి కరకగూడెం మండలానికి విచ్చేసిన కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్ , ఎంఆర్ఓ వట్టం కాంతయ్య, ఎంపీడీవో ఏండివి కుమార్ , సర్పంచ్ పోలేబోయిన సుజాత ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పత్రికా మిత్రులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు

- **కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.50,116 విరాళం**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 23 (జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గౌడ కులస్తులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు ముందుగా గ్రామంలోని శివాలయంలో శివుడికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు కొబ్బరికాయలు కొట్టి శాస్త్రోక్తంగా కార్యక్రమాలను ప్రారంభించారు.ఉత్సవాల భాగంగా ఈనెల 26, 27, 28 తేదీలలో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో గౌడ సంఘం నాయకులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించగా, ఆయన కళ్యాణానికి తన వంతుగా రూ. 50,116 విరాళంగా అందజేస్తానని ప్రకటించారు.గురువారం రోజున ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆలయం వద్ద గౌడ సంఘం నాయకులకు ఈ నగదు అందజేశారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి విరాళం అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళ్యాణ మహోత్సవానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు కూడా మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గోడిశాల కుమారస్వామి, కార్యదర్శి శ్రీపతి సదానందం, ఉపాధ్యక్షుడు గోడిశాల రాజేష్, కల్లుగీత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు కందాల మొగిలి, గోడిశాల విక్రమ్ గౌడ్, జనగాని సురేష్, కొత్తకొండ శ్రీకాంత్, గోడిశాల విజయ్ కళ్యాణ్, కొత్తకొండ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ జనగాని ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ నాయకులు శీలం అనిల్ కుమార్, గొడిశాల రాజయ్య గౌడ్, గోడిశాల యాదగిరి గౌడ్, శనిగరపు వెంకటేష్, డా. బొల్లెపోగు రమేష్ బాబు, అంబాల శ్రీకాంత్, అర్జున్ గౌడ్, రమేష్ చారి, బుచ్చిరాములు గౌడ్, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికలు వాయిదా.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నాడు మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికల ప్రక్రియ రసాభాసగా




మారింది.బీఆర్ఎస్ కౌన్సిలర్ ల కోరం ఉన్న కూడా పరిస్థితుల నడుమ చైర్మన్ మరియు బిజెపి, కాంగ్రెస్ కౌన్సిలర్ లు అందుబాటులో లేకపోవడంతో కమీషనర్ శంకర్ నాయక్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. దాంతో బీఆర్ఎస్ అధిక కౌన్సిలర్లు ఉన్న కోరం ఏర్పాటు చేయాలని ఎన్నికలు జరపాలని, ఎన్నికను వాయిదా వేయడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్స్ .పాపిశెట్టి రాము ,దుడ్డు అంజియాదవ్,ఎనమళ్ళ రమేష్, నాగిళ్ళ జగన్,కాలె యశోదమ్మ,ఎంగలి భాగ్యమ్మ, పుల్లారెడ్డి అనూష,నాయకులు సయ్యద్ ఖలీల్, సైదులు గౌడ్, ఎంగళి రఘు,జంతుక అల్లాజీ,శ్రీశైలం,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

# భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 23, 2026:**





వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారం ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వివిధ రకాల భూ సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం దిశగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని కన్నెపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కన్నేపల్లి మండల తహసిల్దార్ రామచందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, కార్యాలయ పరిధిలో జరిగిన రిజిస్ట్రేషన్ల రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో మూత్రశాలలో నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా చేపడుతున్న చర్యలలో భాగంగా జిల్లాలోని పాఠశాలలలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నెన్నెల, తాండూర్ మండలాల తహసిల్దార్ల కార్యాలయాలను సందర్శించి ఆయా మండలాల తహసిల్దార్లు శ్రీనివాస్, జ్యోత్స్న లతో భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించి పరిష్కార ప్రక్రియ ప్రభుత్వా నబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. వివిధ పనుల నిమిత్తం ఆయా కార్యాలయాలకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారు వచ్చిన కారణాలను తెలుసుకొని దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 23, 2026:**





ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూమి అభివృద్ధి పనులు చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణ పరిధిలో ఏర్పాటు చేస్తున్న లే అవుట్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ లే అవుట్ పనులను ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ, ఉద్యానవనం, ఖాళీ స్థలం వంటి మౌలిక సదుపాయాలను ప్రామాణికంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. లేఅవుట్ ఆమోదంలో రికార్డులను సక్రమంగా పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని, అనుమతుల ప్రకారం మాత్రమే అభివృద్ధి పనులు కొనసాగించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి--అజయ్ పథకంలో ఎంపికైన మండలంలోని కత్తెరసాల గ్రామపంచాయతీ పరిధిలోని కత్తెరసాల, నర్సక్కపేట్, పాగేపల్లి గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్ లతో కలిసి పర్యటించారు. గ్రామాలలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి కాలువల శుభ్రత, మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పగటి వేళల్లో వీధి దీపాలు వెలుగడాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి--అజయ్ పథకం కింద ఎస్. సి. కాలనీలో ప్రతిపాదించిన మురుగు కాలువల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, కాలనీలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించిన దెబ్బతిన్న పైపుల కారణంగా నిలిచిపోయిన నీటి ట్యాంకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. నర్సక్కపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించి, పాఠశాల సరిహద్దు సమస్యపై పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎరువుల దుకాణం తనిఖీలో ట్రేడ్ లైసెన్స్ పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించి, వెంటనే బకాయిలను చెల్లించాలని యజమానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ధాన్యం కొనుగోలు గందరగోళం..

**-- ఎఫ్ఏక్యూ విధానంపై స్పష్టత లేక రైతుల ఆందోళన**

**అశ్వాపురం మండల ఏఈఓ రమ్యశ్రీ .**

**జనసముద్రం న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**



**ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం నాణ్యతను పరిశీలించి రైతులకు టోకెన్లు జారీ చేస్తున్న ఏ ఈ ఓ రమ్యశ్రీ**

అశ్వాపురం మండలం ఏప్రిల్ 23:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏర్పడిన గందరగోళంపై అశ్వాపురం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ రమ్యశ్రీ స్పందించారు. ఎఫ్ఏక్యూ ( ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ)నిర్ధారణలో స్పష్టత లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు.
ఎఫ్ఏక్యూ బాధ్యతలపై అయోమయం:రమ్యశ్రీ మాట్లాడుతూ, జీవో ఎంఎస్ నెంబర్ 17 ప్రకారం ఎఫ్ఏక్యూ నిర్ధారణ బాధ్యత పాక్స్ మరియు కొనుగోలు సంస్థలదే అని స్పష్టం చేశారు. ఏఈఓల పాత్ర పర్యవేక్షణ, సాంకేతిక సహాయం, రైతులకు మార్గదర్శనం వరకే పరిమితం కావాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అనధికారికంగా ఏఈఓలతోనే ఎఫ్ఏక్యూ పరీక్షలు చేయించడం, సొసైటీ సర్టిఫికెట్లపై సంతకాలు తీసుకోవడం జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**ఏఈఓలపై అధిక పనిభారం:**

"ఒక ఏఈఓ అనేక కొనుగోలు కేంద్రాలను క్లస్టర్ స్థాయిలో పర్యవేక్షించాల్సి వస్తోంది. అదే సమయంలో పిపిసి ఇన్‌చార్జ్ ఒక్క కేంద్రానికే బాధ్యత వహిస్తారు. ఈ అసమాన పరిస్థితుల్లో అన్ని కేంద్రాలకు సమయానికి హాజరుకావడం చాలా కష్టమవుతోంది," అని రమ్యశ్రీ తెలిపారు. ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీ, పంట నమోదు వంటి కీలక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏఈఓలపై అదనపు బాధ్యతలు మోపడం వల్ల సమస్య మరింత తీవ్రంగా మారుతోందని చెప్పారు.

కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం:
ఈ పరిపాలనా గందరగోళం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ఆలస్యం అవుతోందని ఆమె వివరించారు. రైతులు గంటల తరబడి, కొన్ని సందర్భాల్లో రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు.

**ఆర్థిక నష్టం ప్రమాదం:**

వర్షాలు, తేమ, నిల్వ సమస్యల వల్ల ధాన్యం నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని రమ్యశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల రైతులు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడి నేరుగా ఆర్థిక నష్టం చవిచూస్తున్నారని తెలిపారు.

తక్షణ చర్యలు అవసరం:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రమే కనిపిస్తున్న ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రమ్యశ్రీ కోరారు. జీవో ఎంఎస్ నెంబర్ 17ను కచ్చితంగా అమలు చేయాలని, అనధికారిక ఆదేశాలను వెంటనే నిలిపివేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను కోరారు.
"రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రధాన లక్ష్యం కావాలి," అని ఆమె స్పష్టం చేశారు.

# ఓరుగల్లు సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 23 (జనసముద్రం):**




ప్రాచీన వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన ఓరుగల్లు, కాకతీయుల కాలం నుంచే ఆధ్యాత్మిక శోభతో, గొలుసుకట్టు చెరువుల జలసంపదతో, వ్యవసాయ పశుసంపదతో విరాజిల్లిన సుభిక్షమైన నేలగా ప్రసిద్ధి చెందింది. సుమారు వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ఈ గడ్డపై పేరిని శివతాండవం వంటి సాంప్రదాయ నృత్యాలు, అద్భుత శిల్పకళలు కాకతీయుల కాలం కళాతృష్ణకు నేటికీ నిలువుటద్దాలుగా నిలిచాయి. ఈ పుణ్యభూమి ఎందరో కవులు, కళాకారులు, వీరులను ప్రపంచానికి అందించింది. ఇంతటి ఘన చరిత్రను, సాంస్కృతిక సామాజిక ఔన్నత్యాన్ని రాబోయే తరాలకు అందించడం మనందరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో "కాకతీయ కళల జాతర" పేరుతో ఓరుగల్లు సాంస్కృతిక సమ్మేళనం మే 8, 9, 10 తేదీలలో మూడు దశలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి ప్రవేశ రుసుము ఉండదని వెల్లడించారు. ఈ సమ్మేళనంలో భాగంగా మే 2, 3 తేదీలలో కాకతీయ విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ భవనం -- తెలుగు విభాగంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు.

**పోటీల వివరాలు :**

గ్రూప్ ఫోక్ సాంగ్స్
గ్రూప్ ఫోక్ డ్యాన్స్
చిత్రలేఖనం
వ్యాసరచన

ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఓరుగల్లు కళాశిఖరాలు అధ్యక్షులు జూపాక శివ, వర్ధమాన యువ గాయకులు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద స్థానిక కళాకారులతో కలిసి ఆవిష్కరించారు.
చేతన కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, ఆసక్తి గల కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో దండేపల్లి సురేష్, గడ్డం రాజనర్సు, మధు చారి, వేముల శ్రీనివాస్, అడ్డూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లంకమల్లారంలో ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ డార్మిటరి ప్రారంభం -- బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లు పాల్గొన్నారు.






**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 23 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీపరిధిలోని అప్గ్రేడ్ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన డార్మిటరి బ్లాక్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కలిసి ఘనంగా ప్రారంభించారు. అలాగే, కళాశాల పరిసర ప్రాంతంలో రూ. 1 కోటి అంచనా వ్యయంతో నిర్మించబడనున్న బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యార్థినులు మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంతంలో విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాధ్యమైన పనిని సాధించడానికి నిదర్శనం "భగీరథుడు"





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 23, 2026:**

నిరంతర ప్రయత్నం, అంకితభావం ఉంటే అసాధ్యమైన పనిని సాధించవచ్చు అని చూపిన మహనీయుడు భగీరధుడు అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ కష్టతరమైన పనిని సాధించడానికి భగీరథ మహర్షిని స్ఫూర్తిగా చూపిస్తామని, తరాలు మారిన భగీరధుడు సాధించిన విజయాన్ని స్మరిస్తూ ఉంటామని తెలిపారు. తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు ఎంత కాలమైనా అంకితభావంతో ప్రయత్నించాలని, భగీరధుడు ఆచరించి చూపారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తపల్లి సర్పంచ్ దుర్గం తిరుపతి.

**మంత్రి వివేక్ సమక్షంలో అనుచరులతో కలిసి చేరిక.**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 23,2026:**



భీమారం మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ,దుర్గం తిరుపతి, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గనుల మరియు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం తిరుపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, మంత్రి వివేక్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ దుర్గం తిరుపతి తో పాటు నాయకులు భోగే రవీందర్, లింగాల మహేందర్, భోగే మహేందర్ మహేందర్ తదితరులు ఉన్నారు. భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపెల్లి మోహన్ రెడ్డి, మద్దికల్ సర్పంచ్ పోతెం సమ్మయ్య, ఆరేపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య,ఎలేకేశ్వరం కాంగ్రెస్ నాయకుడు పర్తిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఎల్కేశ్వరం మాజీ సర్పంచ్ కోడి పే సమ్మయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని, గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ మంత్రి వివేక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారని తెలిపారు.

# జేఈఈమెయిన్స్ లో సత్తా చాటిన విద్యార్థినీలు

**వెల్దండ,ఏప్రిల్,24(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన చొక్కన్న పల్లి గ్రామానికి చెందిన కొమ్ము యాదమ్మ నాగయ్య దంపతుల కూతురు హన్సిక వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసరి రజిత దాసరి లింగమయ్య అలియాస్ (బద్రి) జేఈఈ లో మెయిన్స్ సత్తా చాటారు ఉన్నంత పై చదువులకు ఎదగాలని గ్రామస్తులు అభినందనించారు విద్యార్థినిలు తల్లిదండ్రులను అభినందనించారు అభినందనించిన వారికి వారి తల్లిదండ్రులు ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు



దాసరి అఖిల



కొమ్ము హన్సిక

# దైవ సేవకులు మాతంగి రాజు గారి కి ఘన నివాళి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాలరవికుమార్**



ఈరోజు చేన్నారి గూడేం లో జరిగిన పాస్టర్ రాజు గారి ఆదరణ కూడిక లో హూజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో సేవ చేస్తున్న అన్ని మండలాల పాస్టర్ లు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ రాజు గారు చేసిన పరిచర్య ను కొనియాడారు వారు చేసిన సేవ మరువలేనిది అని వారు విడిచి న పరిచర్య వారి కుటుంబం కొనసాగించాలని కోరారు వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు ఈసందర్భంగా నియోజకవర్గ పరిధిలో పరిచర్య చేస్తున్న సేవకులందరు కలిసి 20 '000 ఇరవై వేలు ఆర్థిక సహాయం అందించారు మరియొక సారి పాస్టర్ ల తో మాట్లాడి ఇంకొంత ఆర్థిక సహాయం అందిస్తమని తెలియ చేశారు పాస్టర్ గారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ముందు కొచ్చి న ప్రతి దైవ సేవకునికి ధన్యవాదాలు తెలిపారు

# గ్రామ ప్రజల సేవే లక్ష్యం



పరిగి మండలం గడసింగాపూర్ గ్రామంలో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు నూతన బోరు వేయించి బోరు మోటర్ ఫిటింగ్ చేయించిన గ్రామ సర్పంచ్.గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పూర్తిగా సహకరిస్తానని సర్పంచ్ అలవేలు నర్సింలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహిపాల్, వార్డ్ సభ్యులు శ్రీనివాస్, రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. వెంకట్ రాములు, మాణిక్యం, రాములు, యాదయ్య, ప్రభు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై సిమెంటుతో గుంతలు పూడ్చివేత



అనునిత్యం వందలాది భారీ వాహనాలు నడవడంతో పరిగి పట్టణంలోని కోర్టు చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు మిషన్ భగీరథ పైపులు లీకై రోడ్లు దెబ్బతిని గుంతల మయంగా మారడంతో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రమాదాలను అరికట్టేందుకు కాంక్రీట్ సిమెంటుతో గుంతలను పూడ్చిన 17 వార్డ్ కౌన్సిలర్ అఖిల శ్రీనివాస్.వారు మాట్లాడుతూ..గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు,కారు డ్రైవర్లు తరచుగా ప్రమాదాలకు గురై గాయపడుతున్నారు అని అన్నారు.కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్,చిన నరసింహులు, సర్వర్, మీర్జా,అబ్దుల్ అజీజ్, షోయబ్ పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షనీయం

### జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాలాది శ్రీనివాస్ గుప్తా



ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ఎంతో హర్షనీయమైన విషయమని వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాలాది శ్రీనివాస్ గుప్తా అన్నారు.ఆయన మాట్లాడుతూ..ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్రం అధికారికంగా పండుగలో చేర్పించాలని కోరడంతో వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అమ్మవారి జయంతిని నిర్వహించేందుకు అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,అందుకు సహకరించి ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డికి రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వీయ జనగణన నమోదు ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ బేబినాయన గారు..



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వీయ జనగణన " కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం బొబ్బిలి కోటలో గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, స్వీయ జనగణన ప్రక్రియకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, దీనిలో ప్రజలు తమ వివరాలను యాప్ లేదా పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.. అలాగే, ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు



అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేయించుకొని హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న జనసేన పార్టీ అధినేత ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్. ఆయుఃరారోగ్యాలతో త్వరగా కోలుకొని, ప్రజాక్షేత్రంలోకి రావాలని బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి డా గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో బొబ్బిలి టౌన్ పాత బొబ్బిలి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లెంక రమేష్, పెద్దింటి మనోజ్ (బాబీ), పైలా హరి,మరడానరవి,ఉల్లి సంతోష్,రేవలా కిరణ్,పేకెటి సురేష్,జమ్ము గణేష్,కొట్టేడ సురేష్,రేగానా సింబు, గొల్లపల్లి జాను,వీరమహిళలు బిగుల లక్ష్మీ, రామలక్ష్మి జన సైనికులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుపై న్యాయం గెలిచినట్టే

### చౌడాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కీ నాయక్

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు పై చౌడాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కీ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్టేనని ఆయన పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు.

ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీష్ రావు పై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని ఆయన విమర్శించారు. న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు.

తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంశంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని విక్కీ నాయక్ పేర్కొన్నారు.

## శ్రీ రామదూత ఆశ్రమాన్ని సందర్శించిన.

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .

జనసముద్రం ప్రతినిది
పి శ్రీనివాస్.



ఆమనగల్ పట్టణంలో పర్యటించిన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పట్టణంలోని.శ్రీ రామదూత ఆశ్రమాన్ని సందర్శించి..ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ శివానంద స్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, వారిఆశీర్వాదం .తీసుకున్నారు,ఈ సందర్భంగా.మాట్లాడుతూ...ప్రస్తుత కాలంలో మానవ జీవితానికి ఆధ్యాత్మికత, దైవభక్తి ఎంతో అవసరమని,దైవభక్తి మనసుకు ప్రశాంతతను,సమాజంలో నైతిక విలువలు,పరస్పర గౌరవం పెంపొందించడంలోఆధ్యాత్మిక కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు,ప్రజలలో సేవా భావం పెంపొందించేందుకుఇలాంటి ఆశ్రమాలు ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొంటూ,ఆశ్రమ నిర్మాణ పనులను పరిశీలించి,దాని అభివృద్ధికి,భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో..ఆశ్రమ నిర్వాహకులతో పాటుస్థానికులు ప్రతాప్ రెడ్డి,రూపం వెంకట్ రెడ్డి మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి శ్రేణిలో ఉత్తీర్ణు లయిన విద్యార్థులకు బహుమతులు అందజేత

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23






ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కల్లూరు బాపురెడ్డి ఉపసర్పంచ్ ఊడుగుల యాదగిరి వార్డు నెంబర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి నాంపల్లి మంజుల మాజీ సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొన్నారు 1తరగతి నుండి 8వ తరగతుల వరకు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయినా విద్యార్థులకు మాజీ సర్పంచ్ ముక్క శంకర్ అందజేయడం జరిగింది ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి వేసవి కాలంలో పిల్లలు అలసిపోకుండా మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం జరిగింది ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో పై చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని చెప్పారు సుదమల్ల శ్రీనివాస్ తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు1వ తరగతి నుండి 8వ తరగతి వరకు హేమంత్ ప్రణవి తనుశ్రీ భవిషన్ సాత్విక్ నిత్యశ్రీ కృతిక ఆదిత్య నికిత మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు ఇట్టి కార్యక్రమంలో హెచ్ ఎం తాళ్లపల్లి శ్రీధర్ ఉపాధ్యాయులు ప్రవీణ్ రావు వేణుమాధవ్ , విజయలక్ష్మి శైలజ అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్వీయ గణన ద్వారా జనగణన వేగవంతం,

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 23, 2026:



జనగణన– 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జన గణనను రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని, జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో ష్ట్రజూం://ంఎ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, జనగణలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. దినపత్రికలు, లోకల్ కేబుల్ చానళ్లు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా, కార్యాలయాలను ప్రదర్శన ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

## జిల్లాలో ఆహార భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు జిల్లా ఆహార భద్రత అధికారి శరత్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఉబ్బనపల్లి ప్రసాద్ ఏప్రిల్:23

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన ఆహారం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆహార భద్రత శాఖ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆహార భద్రత అధికారి శరత్ ఒక ప్రకటన లో తెలిపారు అక్టోబర్ 2025 నుండి ఇప్పటివరకు జిల్లాలోని మణుగూరు చెర్ల దుమ్ముగూడెం అశ్వారావుపేట అశ్వాపురం భద్రాచలం బూర్గంపహాడ్ పాల్వంచ తదితర మండలాల్లో హోటళ్లు రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బేకరీలు స్వీట్స్ షాపులు ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు ఈ తనిఖీలలో భాగంగా వివిధ ఆహార పదార్థాలపై సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపిస్తున్నామని తెలిపారు ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించిన 42 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించామని పేర్కొన్నారు లోపాలు గుర్తించిన సంస్థలకు ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కఠినంగా ఆదేశించామని వెల్లడించారు

ప్రజల ఆరోగ్య విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఆయన జిల్లాలోని అన్ని ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు(అక్టోబర్ 2025 నుండి)

ఎన్ఫోర్స్మెంట్ సాంపిల్స్ 70

సర్వైలెన్స్ సాంపిల్స్ 105 మొత్తం తనిఖీలు (ఖీశీజశీ) 210 నాణ్యత లోపం కేసులు 21

అసురక్షిత ఆహార కేసులు 9

లైసెన్స్ మేళాలు3

జారీ చేసిన లైసెన్సులు 111

జారీ చేసిన రిజిస్ట్రేషన్లు 343

ఇంప్రూవ్మెంట్ నోటీసులు 15

పరిష్కరించిన కేసులు 12

వసూలు చేసిన జరిమానా 53,000

ప్రత్యేక డ్రైవ్స్ 6

ప్రజలు కూడా ఆహార భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని శరత్ కోరారు ఎక్కడైనా అశుభ్రత కల్తీ లేదా నాణ్యతలేని ఆహారం విక్రయం జరుగుతున్నట్లు గమనించినట్లయితే పాల్వంచలోని ×ణూజ కార్యాలయంలో ఖీ3 గదిలో ఉన్న ఆహార భద్రత కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు జిల్లాలో ప్రజలకు నాణ్యమైన సురక్షితమైన ఆహారం అందుబాటులో ఉండేలా ఆహార భద్రత శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు

## జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సి.ఐ.ఎస్.ఎఫ్, డి.ఐ జి,పర్యటన,



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 23,2026:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను గురువారం రోజున సిఐఎస్ఎఫ్ డిఐజి, ఎం.జి, రాఘవేంద్ర కుమార్, సందర్శించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనకు విచ్చేసిన సిఐఎస్ఎఫ్ డిఐజి కి, జిఎం ఎం. మదన్మోహన్, పూల మొక్కతో స్వాగతం పలికి సన్మానించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనలో భాగంగా సిఐఎస్ఎఫ్ డిఐజి, ఎం. జి, రాఘవేంద్ర కుమార్, పవర్ ప్లాంట్ లోని సిఐఎస్ఎఫ్ యూనిట్ ను తనిఖీ చేసి, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భద్రతపరంగా తీసుకుంటున్న చర్యలను జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, ను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, ఎస్ ఓ టు జిఎం, శంకర్, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు



# దీపికా పదుకొణె ప్రకటన.. అల్లు అర్జున్ 'రాకా'పై టీమ్ క్లారిటీ

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా' . భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీ కి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది.

సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు? అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.




# మెక్సికో ఈవెంట్‌లో 'వారణాసి' ప్రదర్శన..

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి' . ఈ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్ తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరుకానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.




# మరోసారి కలిసొస్తారా!

సిద్ధార్థ్ – త్రిష జోడీ అనగానే తెలుగు ప్రేక్షకులకు 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' సినిమానే గుర్తొస్తుంది. ఆ సినిమా అంతగా ప్రభావం చూపింది. మరోసారి ఆ జోడీ కలిసి తెరపైకొచ్చే సంకేతాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో ప్రేమకథతో ప్రేక్షకులపై తిరుగులేని ప్రభావం చూపించిన ఈ జంట కోసం ప్రస్తుతం ప్రేమ, పెళ్లితో ముడిపడిన ఓ కథ సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. దిల్‌రాజు నిర్మాణంలో ఓ కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్టు సమాచారం. 'భర్తగా మారకు బ్యాచిలరూ...' అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. నిర్మాణ వర్గాలు ఈ సినిమాపై అధికారికంగా ఎలాంటి వివరాల్ని వెల్లడించలేదు. దీనిపై స్పష్టత రావాలంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే.

# 'ఆదర్శ కుటుంబం'లోకి తమన్ ఎంట్రీ!

2త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా 'ఆదర్శ కుటుంబం' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పుడు మ్యూజిక్ డైరెక్టర్‌గా హర్షవర్ధన్ రామేశ్వర్‌ను ఎంపిక చేశారు. తాజాగా ఆయన ఈ సినిమా నుంచి వైదొలిగినట్లు వార్తలు వస్తున్నాయి.


ఆయన స్థానంలో తమన్ ఎంట్రీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రానప్పటికీ వార్త మాత్రం సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. ఇటీవల విడుదలైన 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా తమన్ చివరి నిమిషంలో భాగమయ్యారు. పాటలన్నీ దేవిశ్రీ సమకూర్చగా, నేపథ్య సంగీతం అందించే బాధ్యతని మాత్రం తమన్ తీసుకున్న విషయం తెలిసింది. దీంతో అప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్'.. ఇప్పుడు 'ఆదర్శకుటుంబం'.. అంటూ తమన్‌ను ఉద్దేశించి అభిమానులు పోస్టులు పెడుతున్నారు.

హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ



(చినబాబు) 'ఆదర్శ కుటుంబం'ని నిర్మిస్తున్నారు. 'హౌస్ నం47' అనేది ఉప శీర్షిక. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో నారా రోహిత్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. మే నాటికి చిత్రీకరణ పూర్తి చేయడమే లక్ష్యంగా టీమ్ వర్క్ చేస్తోంది. కుటుంబ భావోద్వేగాలతో ముడిపడి ఉన్న క్రైమ్ డ్రామాగా ముస్తాబవుతోంది. త్రివిక్రమ్ – వెంకీ నుంచి కోరుకునే వినోదాత్మక అంశాలు పుష్కలంగా ఉండనున్నాయి.

# ఏక్ పాండే... ముగ్గురు హసీనాలు



అందాల రాణిని చూడగానే మనసు పడితే.. గుండెకు చాలా కష్టంగా ఉంటుంది.. అందుకే ఈ సమస్యని మనసులోనే పరిష్కరించాలంటూ ముగ్గురు భామలతో కలిసి సంగీత్‌లో స్టెప్పులేస్తున్నాడు బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా. ఆయన.. సారా అలీఖాన్, వామికా గబ్బి, రకుల్ ప్రీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఈ చిత్రానికి ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, రేణు రవిచోప్రా, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మే 15న ఈ సినిమా థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'రూప్ ది రాణి' అనే గీతాన్ని విడుదల చేసింది. 'ముగ్గురు హసీనాలు.. ఏక్ పాండేజీ... ఫుల్ హంగామా' అనే క్యాప్షన్‌ని జోడించింది. పెళ్లి సందడిలో హీరో.. హీరోయిన్లతో కలిసి చేస్తున్న డాన్స్ సన్నివేశాలతో సాగుతున్న ఈ పాట ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంది. ఈ గీతానికి ఇందీవర్ సాహిత్యం అందించగా.. గురు రంధవా, హీర్‌తో కలిసి ఆలపించారు. ఈ సినిమాలో ఆయుష్మాన్ ప్రజాపతి పాండే పాత్రలో అలరించనున్నాడు.

# పెద్ది కోసం శ్రుతిహాసన్

ప్రత్యేకగీతం మినహా 'పెద్ది' సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఇక ప్రత్యేకగీతం చిత్రీకరణకు రంగం సిద్ధమైంది. ఆ పాటలో ఆడిపాడనున్న కథానాయిక అన్వేషణ ఎట్టకేలకి పూర్తయింది. అగ్ర కథానాయిక శ్రుతిహాసన్ ఆ పాట కోసం రంగంలోకి దిగనున్నారు. మృణాల్ ఠాకూర్ మొదలుకొని పలువురు కథానాయికల పేర్లని చిత్రబృందం పరిశీలించింది. చివరికి శ్రుతిని ఖరారు చేసింది. ఈ నెల 26 నుంచే హైదరాబాద్ శివార్లలో తీర్చిదిద్దిన ప్రత్యేక సెట్‌లో పాటని చిత్రీకరించనున్నారు. శ్రుతిహాసన్ ప్రత్యేకగీతాల్లో ఆడిపాడటం కొత్తేమీ కాదు. ఇదివరకు 'ఆగడు' సినిమాలో 'జంక్షన్‌లో...' అంటూ మహేశ్‌బాబుతో కలిసి సందడి చేశారు. తెలుగులో ఆమె చేస్తున్న రెండో ప్రత్యేకగీతం 'పెద్ది' సినిమాలోనే. శ్రుతిహాసన్ ఇదివరకు రామ్‌చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో నటించారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్, జాన్వీ కపూర్ జంటగా రూపొందుతున్న 'పెద్ది' సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,ఏప్రిల్,24,2026

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం

**-గిరిజనులపై దాడులపై మంత్రివర్యులు సంధ్యారాణి తీవ్ర వ్యాఖ్యలు**
**-రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్**



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 23,**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గిరిజన మరియు శిశు సంరక్షణ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో పత్రికా సమావేశం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్ పాల్గొన్నారు, గత ప్రభుత్వ కాలంలో గిరిజనులపై జరిగిన దాడులను మంత్రివర్యులు వివరించారు, మావిగన్ అంశంపై కూడా స్పష్టమైన వివరణ ఇచ్చారు, గిరిజనుల హక్కులను నిర్లక్ష్యం చేసిన ఘటనలను ఆమె తీవ్రంగా ఖండించారు, దళితులపై జరిగిన అన్యాయాలను కూడా ప్రస్తావించారు, దళితులకు ద్రోహం చేసిన వ్యక్తిగా అనంతబాబును ఆమె విమర్శించారు, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు, గిరిజనుల రక్షణకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు,ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తుందని వెల్లడించారు,ఈ పత్రికా సమావేశం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ప్రమాదానికి గురైన బల్లెం శివయ్యను పరామర్శించిన వల్లభనేని వంశీ మోహన్





**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామానికి చెందిన బల్లెం శివయ్యను మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ గురువారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శివయ్య చేతి ఎముక విరగడంతో, ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న శివయ్యను ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని వంశీ మోహన్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వంశీ మోహన్ శివయ్యకు ధైర్యం చెబుతూ, శస్త్రచికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిగారు. ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో వంశీ మోహన్‌తో పాటు రామవరప్పాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మెట సాంబశివరావు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారు కూడా శివయ్య ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీసి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మాచర్లకు కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిదే : నవులూరి శివారెడ్డి





**జనసముద్ర న్యూస్, మాచర్ల, ఏప్రిల్ 23;**

గత వైసిపి 18 సంవత్సరాల పరిపాలన కాలంలో జరగని నియోజకవర్గ అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాల్లోనే చేసి చూపించిన ఘనత మాచర్ల ఎమ్మెల్యే జోల కంటి బ్రహ్మానందరెడ్డి కే దక్కుతుందని మాజీ జయభారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరు శివారెడ్డి అన్నారు. అలాగే మాచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి శివారులో ఎమ్మెస్సార్ టౌన్షిప్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఘనత, దుర్గి మండలంలోని ఆత్మకూరు వద్ద అన్ని రకాల మౌలిక సదుపాయాలతో 70 ఎకరాల్లో ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు, రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో సుమారు మూడు కోట్ల రూపాయల టిటిడి నిధులతో దేవాలయం పునర్నిర్మాణం చేపట్టిన ఘనత, పాల్వాయి జంక్షన్ నుంచి మంచికల్లు గ్రామానికి తారురోడ్డు, గ్రామంలో పలు సీసీ రోడ్లు వేయించిన ఘనత, మాచర్ల చెన్నకేశవ స్వామివారి దేవాలయానికి టీటీడీ నుంచి నిధులు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం, మాచర్ల నుండి జమ్మలమడక వెళ్ళే రహదారి మధ్యలో ఉన్న వినాయకుడి గుట్ట లోని వీధి వీధికి సీసీ రోడ్లు వేయించిన ఘనత, నియోజకవర్గంలోని కారంపూడి పట్టణంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికే దక్కుతుందని నవులూరి శివారెడ్డి అన్నారు. అలాగే ఎమ్మెల్యే ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు మాచర్ల నియోజకవర్గంలో చేపట్టాలని ఆకాంక్షించారు.

# వైఎస్సార్‌సీపీ నాయకుడు దోనే శ్రీనివాసరావును పరామర్శించిన వల్లభనేని వంశీ



**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి దోనే శ్రీనివాసరావును వల్లభనేని వంశీ మోహన్ పరామర్శించారు.

ఇటీవల శ్రీనివాసరావుకు శస్త్రచికిత్స జరగడంతో ప్రస్తుతం ఆయన తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వంశీ మోహన్, గురువారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో ప్రజా సేవలోకి రావాలని శ్రీనివాసరావును వంశీ మోహన్ ఆకాంక్షించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో రామవరప్పాడు గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సమ్మెట సాంబశివరావు పాల్గొని శ్రీనివాసరావు ఆరోగ్య వివరాలను ఆరా తీశారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య కుల దేవత వాసవీ జయంతి వేడుకలు



**జనసముద్రం న్యూస్ బెలుగుప్ప ఏప్రిల్ 23**

వైశాఖ శుద్ధ సప్తమి రోజున ఆర్యవైశ్య కులదేవత అయిన వాసవిమాత జయంతి వేడుకలను బెలుగుప్ప ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలై తరువాత 108 లీటర్ల పాలతో అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు. తదుపరి సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారం ప్రకారం బెలుగుప్ప లక్ష్మీ బజార్ నందు గల లక్ష్మీనారాయణ స్వామివారి ఇంటి నుండి హంస, ప్రత్యూషలు అమ్మవారి కలశాలను ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో స్థానిక నగరేశ్వర స్వామి దేవస్థానంలో కొలువైయున్న ఆర్యవైశ్య కులదేవత వాసవి దేవి సన్నిధి వరకు తీసుకువెళ్లడం జరిగింది అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వెండి రథంలో మేళ తాళాలు, షేరి డ్రమ్స్ నడుమ వాసవి దేవి వెండిరథాన్ని బెలుగుప్ప మండల కేంద్రంలోని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అందరూ పాల్గొన్నారు.

# శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలలో సెన్సెస్--2027 అవగాహన కార్యక్రమం

## విద్యార్థుల్లో జాతీయ బాధ్యతలపై చైతన్యం -- వివిధ పోటీల ద్వారా ప్రతిభ వికాసం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23 :**




విద్యార్థుల్లో జాతీయ కర్తవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు "సెన్సెస్--2027 స్టూడెంట్స్ అవేర్నెస్ ప్రోగ్రాం"ను గురువారం శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో గణాంకాల ప్రాముఖ్యత, జనాభా లెక్కల అవసరం, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర వంటి అంశాలపై స్పష్టత కలిగించడమే లక్ష్యంగా జరిగింది.
ఈ సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, డ్రాయింగ్ వంటి విభిన్న పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సెన్సెస్ ప్రాముఖ్యతను వివిధ కోణాల్లో ఆవిష్కరించిన విద్యార్థుల ఆలోచనలు, ప్రసంగాలు, చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య మాట్లాడుతూ, "సెన్సెస్ అనేది దేశ అభివృద్ధికి మూలస్తంభం. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో జనాభా లెక్కలు కీలక పాత్ర పోషిస్తాయి. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఈ అంశాలపై అవగాహన కలిగి ఉంటే, భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారు" అని అన్నారు.కరస్పాండెంట్ రామ తులసి మాట్లాడుతూ, "విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అవగాహనను పెంపొందించాలి. సెన్సెస్--2027 వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం మీద ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో మంచి చైతన్యాన్ని కలిగించింది.

# స్పందన లో తల్లిదండ్రులు సాధికారత కార్యక్రమం

## దివ్యాంగులకు చేస్తున్న సేవలను ప్రశంసించిన గన్నవరం తహసీల్దార్

**గన్నవరం నియోజవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో గురువారం నాడు ఘనంగా తల్లిదండ్రుల సాధికారత కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం స్పందన దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకుఅవగాహన,మార్గదర్శకత్వం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ముఖ్యంగా ఏర్పాటు చేయబడింది.






ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గన్నవరం తహసీల్దార్ బి. వెంకట శివయ్య గారు మాట్లాడుతూ గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల అభివృద్ధి కోసం స్పందన మానసిక వికాస కేంద్రం చేస్తున్న సేవలు నిజంగా అభినందనీయమని ఆయన తెలిపారు.మానసిక దివ్యాంగులకు సేవలు చెయ్యాలంటే ఓర్పు నేర్పు ప్రేమ కావాలని జీవితాన్ని త్యాగం చేసేవారు ఇలాంటి సేవలు చెయ్యగలరని శివయ్య గారు పేర్కొన్నారు.సమాజంలో దివ్యాంగుల పట్ల అవగాహన పెంపొందించడం మాత్రమే కాకుండా, వారికి అవసరమైన విద్య, శిక్షణ, పునరావాస సేవలను అందించడం ద్వారా వారి జీవితాలలో సానుకూల మార్పులు తీసుకురావడం గొప్ప విషయం వెంకట శివయ్య గారు అన్నారు.అలాగే, తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, ఈ తరహా కార్యక్రమం ద్వారా వారికి సరైన దిశానిర్దేశం లభిస్తుందని, దీని వలన పిల్లల భవిష్యత్తు మరింత మెరుగవుతుందని, ప్రభుత్వ పథకాలు మరియు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, దివ్యాంగుల హక్కుల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నిపుణులు తల్లిదండ్రులకు దివ్యాంగ పిల్లల సంరక్షణ, ప్రత్యేక విద్యా పద్ధతులు, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు మరియు రోజువారీ జీవన నైపుణ్యాలపై వివరంగా సూచనలు అందించారు. తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకుంటూ,సందేహాలనునివృత్తి చేసుకున్నారు
.హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను సెక్రటరీ రజత వెంకట్ చేస్తున్న సేవలను తహసీల్దార్ ప్రశంసించారు
.కార్యక్రమం పాల్గొన్న తల్లిదండ్రులు మరియు అతిథులు స్పందన మానసిక వికాస కేంద్రం చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని
కోరుకున్నారు. ఈ కార్యక్రమం దివ్యాంగ పిల్లల అభివృద్ధికి ఒక మంచి దిశగా నిలిచింది.సంస్థ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

# మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి ఉపేక్షలు ఉండవు

**మహిళల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యతగా తీసుకున్నాం-- జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS**

**జనసముద్రం న్యూస్ కళ్యాణదుర్గం ఏప్రిల్ 23**



కళ్యాణదుర్గం పట్టణంలో మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన సదస్సు... భారీగా బైకు ర్యాలీ... పాల్గొన్న జిల్లా ఎస్పీ మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే
కళ్యాణదుర్గం పట్టణంలోని గోవిందరాజులు కళ్యాణ మండపంలో ఈరోజు మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. జగదీష్ IPS మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం మరియు పోలీసుశాఖలు అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్ మరియు స్త్రీ రక్ష పోర్టల్‌ల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు.
అదేవిధంగా.... ప్రేమ వివాహాల పేరుతో జరిగే మోసాలు, బాల్య వివాహాల దుష్ప్రభావాలు, మరియు పోక్సో చట్టం (ఇూజుూ ూవ్) గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగేనేరాలకుఈచట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.
సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎలా జరుగుతున్నాయో అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, మరియు యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.
గంజాయి, తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగు లు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు చేరవేయాలన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... మహిళా భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.
అంతకు మునుపు... జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS మరియు ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులు, స్థానికులు, తదితరులు లిబైకు ర్యాలీ నిర్వహించారు. అర్బన్ పోలీసు స్టేషన్ నుండీ వాల్మీకి సర్కిల్ , టీ సర్కిల్ ల మీదుగా గోవిందరాజుల ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది
ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవిబాబు, మహబూబ్ బాషా, పలువురు సి.ఐ లు, ఎస్సైలు మరియు స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
: అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా ఎస్పీ మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలేని సురేంద్రబాబు తదితరులు

# పోలవరం ప్రభుత్వ పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ డే ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 23,**

ఏలూరు జిల్లా, పోలవరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ డే అండ్ కల్చరల్ప్రోగ్రాం వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి హాజరయ్యారు.విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి, ఈ వేడుకల్లో పోలవరం ఎంపీపీ సుంకర. వెంకటరెడ్డి, ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ బాబు, తహసిల్దార్ సాయి రాజు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఈఓ సత్యనారాయణ, మరియు ఇతర ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు, విద్యార్థుల ప్రతిభను అభినందించిన డైరెక్టర్ వారికి ప్రోత్సాహం అందించారు.క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు, అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ అందజేశారు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని ఆనందంగా ఆస్వాదించారు, పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





## దాడిలో గాయపడిన దళిత యువకుడ్ని పరామర్శించిన రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కోడూరు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23:**

ఒంటిమిట్టలో దళిత యువకుని పై టిడిపి నాయకుల దాడుల్లో తీవ్రంగా గాయపడ్డ హర్షవర్ధన్ ను గురువారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మరియు ,రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పరామర్శించారు.

ఈ సందర్భంగామీడియాతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితుడు హర్షవర్ధన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో తక్షణ వైద్యం అందించాలని ఫోన్ ద్వారా రిమ్స్ ఆర్ యం కు చెప్పడం జరిగినది.

టిడిపి అధికారం చేపట్టినప్పటి నుండి మహిళలపై, దళితులపై దాడులు చేస్తూ,అధికార మదం,తో దాడులకు తెగబడుతున్న కూటమి పార్టీ నాయకుల నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైతే బాధితునికి తక్షణ సహాయం కొరకు ఇంతవరకు ప్రభుత్వ పరిహారం అందలేదని విమర్శించారు

వైయస్సార్ సిపి పార్టీ తరపున బాధితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న రాష్ట్ర డైరెక్టర్లు ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డి శేషారెడ్డి శివారెడ్డి వైసీపీపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిగడ్డి కట్టల కట్టే మిషన్ లో పడి సగానికి తెగిన యువకుడి చేయి

**జనసముద్రంన్యూస్, కారంపూడి మండలం, ఏప్రిల్ 23;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని చిన్నగార్లపాడు గ్రామం లో బత్తుల వెంకటేష్ (22) సం.రాలు వయస్సు గల యువకుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పొలం లో పనిచేస్తున్న సమయంలో వరిగడ్డి కట్టలు కట్టే మిషన్ కి దారం చుట్టుకోగా దాన్ని చేత్తో తొలగించే క్రమంలో ట్రాక్టర్ ఇంజన్ ఆన్ లో ఉండటంతో చెయ్యి మిషన్లో ఇరుక్కొని సగానికి పైగా కట్ అయ్యింది. తీవ్ర గాయాలతో ఉన్న యువకుడిని గమనించిన తోటి పొలాల వారు యువకుడిని



హుటాహుటిన పిడుగురాళ్ల ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. డాక్టర్ సలహా మేరకు గుంటూరు లోని ఓ ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ కు తరిలించారు

## ఉత్తమ సేవ కు అత్యుత్తమ పురస్కారాలు



**భీమడోలు ఏప్రిల్ 23 జనం సముద్రం న్యూస్ ప్రతినిధి**

గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరుగురు దక్కిన పురస్కారంవైద్యులు, వైద్య సిబ్బంది నేటి సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్న భీమడోలు మండలం గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరుగురు సిబ్బందికి ఉత్తమ సేవ పురస్కారం దక్కిందని చెప్పారు. నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదిన సందర్భంగా మే 12వ తేదీన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. తాడేపల్లిగూడెం జ్యోతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఈ రోజున స్థానిక శాసనసభ్యులు బొల్లిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ పురస్కారాలు అందజేశారు. దువ్వాటి విజయ కుమారి(ఆశా వర్కర్) దాసరి శాంతి(స్టాఫ్ నర్సు) రమాదేవి(ఎంఎల్ హెచ్పీ) వెంకటలక్ష్మి(ఎఎన్ఎం) పెద కోటమ్మ(ఏఎన్ఎం) జాస్మిన్(ఆశ్రం వర్కర్)లు శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## గుండుగొలను కుండీలు పేట లో భగీరథుడి జయంతి ఉత్సవాలు

**భీమడోలు ఏప్రిల్ 23 జనం సముద్రం న్యూస్ ప్రతినిధి**

గుండుగొలను సగర కుల వంశస్తుల గ్రామ సంఘం నాయకుడు కాలవ నాగరాజు ఆధ్వర్యంలో కుండీల పేటలో భగీరథుడి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు తన పూర్వీకుల విమోచనం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని అన్నారు.

భగీరథుడి పితృదేవతలు ఒక శాపం వల్ల బూడిదగా మారిపోయారు. వారిని విముక్తి చేయాలంటే గంగాదేవి భూమికి వచ్చి వారి మీద ప్రవహించాలి అని దానికోసం భగీరథుడు కొన్ని సంవత్సరాల పాటు కఠోర తపస్సు గంగను భూమి పైకి తీసుకొచ్చాడు అని అన్నారు. భగీరథుడి జయంతి ని పురస్కరించుకొని కుండీలు పేట వద్ద 3000 మందితో భారీ అన్న సమారాధన నిర్వహించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి



చిన్న సత్యనారాయణ, గండికోట ఏసురత్నం, తాడిశెట్టి రంగారావు, కాలవ తిరుమల వెంకటేష్ , కాలవ దుర్గాప్రసాద్, తాడిశెట్టి వేణు, తాడిశెట్టి దొరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శికి సన్మానం..

**కుక్కునూరు ది 23 ఏప్రిల్ 2026 జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

వైసీపీ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన కుకునూరు మండలం గణపవరం గ్రామానికి చెందిన గాడిద రాంబాబును వైసిపి కార్యకర్తలు నాయకులు ఆయన ఇంటి వద్ద కలిసి శాలువాతో ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించి కుటుంబ సభ్యులకు మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గాడిద రాంబాబుకి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా చోటు కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గాడిద గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండమనె సామెతను నిజం చేస్తూ అట్టడుగు వర్గానికి చెందిన రాంబాబు సాధారణ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ప్రజా సమస్యలపై గళం విప్పి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తనకు తానుగా నిలదొక్కుకుని రాజకీయంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి వైసిపి పార్టీకి అంకిత భావంతో పనిచేసి కృషితో నా ఆస్తి దుర్భిక్షం అని పేద ప్రజల పక్షపాతి అని రుజువు చేసి



ఎంతో ప్రాధాన్యత కలిగిన జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎదగడం రాంబాబు నిబద్ధతకు కొలమానం అని ఆయన కొనియాడారు వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి హోదాలో కుక్కునూరు మండల వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎస్సీల సంక్షేమానికి తన వంతు పాటుపడాలని ఆయన కోరారు రాంబాబు రాజకీయ ప్రస్థానంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తోకల వెంకటకృష్ణ గాడిద ఈశ్వరయ్య నాగరాజు వైస్ ఎంపీపీ రామచంద్రం ములకలపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పీలేరు హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ మృతి: కన్నీటి వీడ్కోలు పలికిన పోలీసులు..

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఏప్రిల్ 23:**

పీలేరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ 3175 గాపనిచేస్తున్నబి.వెంకటరమణ (55) అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణం జిల్లా పోలీసు శాఖలోవిషాదాన్నినింపింది.గురువారం ములకల చెరువుమండలం చౌడ సముద్రం గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పోలీసు అధికారులు, తోటి సిబ్బంది, బంధువులు , కుటుంబసభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.1993లో పోలీస్ శాఖలో చేరిన వెంకటరమణ, సుమారు 33 ఏళ్ల పాటు చిత్తూరు అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించారు. విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణగా ఉండే ఆయన, అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మరణించడం అందరినీ కలిచివేసింది. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు (కుమార్తె, ఇద్దరు కుమారులు) ఉన్నారు.



కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్పీ

హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ మృతి పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఒక హెడ్ కానిస్టేబుల్ ను కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండి ఏఆర్ఎస్ఐ జయచంద్ర, ములకలచెరువు ఏఎస్ఐ శ్యాంసుందర్ మృతుని నివాసానికి చేరుకుని నివాళులర్పించారు.



దహన సంస్కారాల తక్షణ ఖర్చుల నిమిత్తం ఎస్పీ గారి ఆదేశాల మేరకు 1 లక్ష రూపాయల నగదును మృతుని సతీమణి భారతమ్మకు అందజేసి ఓదార్చారు.

గౌరవ వందనంతో వీడ్కోలు

చౌడ సముద్రం గ్రామంలో వెంకటరమణ భౌతికకాయానికి పోలీసులు నివాళులర్పించారు. ఏఆర్ పోలీసుల ప్రత్యేక బృందం గాలిలోకి కాల్పులు జరిపి ప్రభుత్వ అధికార లాంఛనాలతో కడసారి గౌరవం చాటారు.

## మేడే మహా సంకల్ప గర్జనను విజయవంతం చేయండి: మేడే మహా సంకల్ప గర్జనకు పిఎస్టి యు సంపూర్ణ మద్దతు.

**ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులులెక్కల జమాల్ రెడ్డి ,**

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23::పదవీ విరమణ అనంతరం ఉద్యోగి భవిష్యత్తును అగమ్య గోచరంగా చేస్తున్నటువంటి సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని ఏకైక లక్ష్యంతో మే 1న కడపలో నిర్వహించ తల పట్టిన మహాసంకల్ప గర్జనను ఉపాధ్యాయ, ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని , మేడే( మే1 వ తేదీ) మహా సంకల్ప గర్జనకు పిఎస్టి యు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఒంటిమిట్ట



మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లి నందు మే డే మహా సంకల్ప గర్జన సిపిఎస్ రద్దు కొరకు పోస్టర్ను రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు రాజారెడ్డి, సుబ్బరాజా, రామకృష్ణ ,కవిత, కృష్ణకుమారి, మహబూబ్ ఖాన్, సురేష్ కుమార్, వరలక్ష్మి ,సువర్ణ కుమారి, గంగాదేవి, రహమతునిషా లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఉపాధ్యాయులురాజారెడ్డి మాట్లాడుతూ నేడు ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలు పోరాటం ద్వారా మాత్రమే సాధ్యమవుతాయనిరిటైర్మెంట్అనంతరం గౌరవ ప్రదమైన జీవితం కోసం పాత పెన్షన్ పునరుద్ధరణ చేసి తీరాలని ఆయన ఆకాంక్షించారు. మే 1వ తేదీన ఎర్రముక్కపల్లె వాజ్పేయి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బహిరంగ ర్యాలీ ఉంటుందని తదనంతరం పాత పెన్షన్ కొరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా ప్రారంభమవుతుందని అన్నారు . కావున పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఉద్యోగులు హాజరై ర్యాలీని మరియు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మిగనూరులో నకిలీ పత్తి విత్తనాలు సీజ్

**-శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్ నందు అనధికారిక పత్తి విత్తనాలు**
**-వీటి విలువ రూ,8,62,257-00 .**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 23**

ఈ రోజు 23బి04బి2026 వ తేదీన ఎమ్మిగనూరు, గంజహల్లి రోడ్డు నందు ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్ విత్తన దుకాణం నందు సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా అన్ని రకాల విత్తనాలను తనిఖీ నిమిత్తం సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి , మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణంలో అనధికారికంగా పత్తి విత్తనాలు ఉంచుకొని ఎటువంటి సోర్స్ లేకుండా రైతులకు విక్రయిస్తుండగా మొత్తం 957 ప్యాకెట్లు సీజ్ చేసి మరియు 6ఏ కేసు నమోదు చేయడమైనది.

ఈ విత్తనాల విలువ రూ 8,62,257/-,

నకిలీ విత్తనాల వల్ల రైతులకు తీవ్ర నష్టం, ఆర్థిక కష్టాలు సంభవిస్థాయి. ఇవి దిగుబడిని పూర్తిగా దెబ్బతీస్తాయి..

నకిలీ విత్తనాల వల్ల కలిగే ప్రధాన నష్టాలు ఈ విధంగా ఉంటాయి

1..మొలకశాతం తక్కువ నకిలీ విత్తనాలను నాటడం





వల్ల అవి సరిగా మొలకెత్తవు. దీనివల్ల పంట రాకుండా పోతుంది

2.పంట వైఫల్యం ఈ విత్తనాల వల్ల పెరిగే మొక్కలు బలహీనంగా ఉండి తెగుళ్లు మరియు వ్యాధుల బారిన పడి పంట మొత్తం నాశనం అవుతుంది

3.దిగుబడి తగ్గడం నాణ్యతలేని విత్తనాల వల్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. దీనివల్ల పెట్టుబడి కూడా రాదు.

4.లిఆర్థిక నష్టం ఒ అప్పులులివిత్తనాలు, ఎరువులు మరియు సాగుపై పెట్టిన పెట్టుబడి అంతా వృధా అయ్యి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతారు..

5.నిషేధిత విత్తనాలు కొన్ని నకిలీ విత్తనాలు హెచ్ టి (Herbicide Tolarent H T ) రకాలు పర్యావరణానికి,నెల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి

ఈ విత్తనాల సీజ్ ద్వారా మండల వ్యవసాయాధికారి రైతులకు కొన్ని సూచనలు చేశారు

బివిత్తనాలు ప్యాకెట్లు పంటకాలం పూర్తయ్యేదాకా రైతుల తమ వద్దనే భద్రపరచుకోవాలి

బివిత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలి మరియు రసీదును పొందాలి..

బితక్కువ ధరకే విత్తనాలు వస్తున్నాయంటే నమ్మవద్దు..అని సూచనలు చేశారు

విత్తనాలను కొనుగోలు చేసుకునే డీలర్లకు ముఖ్యంగా ఫారం – జ సర్టిఫికేట్, రైతులకు విక్రయించే అన్ని రకాల విత్తనాలు లైసెన్సులో ఇంక్లూడ్ అయి ఉండాలి మరియు గోడౌన్ లైసెన్సులో ఇంక్లూడ్ చేసుకొని మాత్రమే విత్తనాలను రైతులకు విక్రయించాలి.. అటువంటిది ఏమీ లేకుండా విక్రయిస్తే 420 (చీటింగ్) కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడమైనది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల వ్యవసాయ అధికారి ఎం శివ శంకర్ ఎమ్మిగనూరు,సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి.

## మంచి పుస్తకం.. మనిషి జీవితానికే దిక్సూచి: లక్ష్మీ సుజన.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 23**

"పుస్తకాలు కేవలం కాగితాల కట్టలు కావు, అవి విజ్ఞాన భాండాగారాలు. ఒక మంచి పుస్తకం మనిషి జీవితాన్ని ఉన్నత శిఖరాలకు నడిపించే దిక్సూచి వంటిది" అని ఎం.ఎం. పురం సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి పి. లక్ష్మీ సుజన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ళ శాఖ గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన 'అంతర్జాతీయ పుస్తక దినోత్సవం మరియు కాపీరైట్ డే' అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...మహాకవి గురజాడ అప్పారావు చెప్పినట్లు "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ, ఒక మంచి పుస్తకం కొనుక్కో" అన్న మాట నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. నిరంతరం పుస్తకాలు చదివేవారి మెదడు చురుగ్గా ఉంటుందని, ఏకాగ్రత పెరగడంతో పాటు ఒంటరితనం దరిచేరదని తెలిపారు. కనీసం రోజుకు ఒక గంట సమయాన్ని పఠనానికి కేటాయించడం ఒక ఉద్యమంలా సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

**విజ్ఞాన గనులు మన గ్రంథాలయాలు:**

గ్రంథాలయ అధికారి అమర్నాథ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ల వాడకం వల్ల పుస్తక పఠనం తగ్గుతోందని, అయితే పుస్తకంలో చదివిన విషయం దశాబ్దాల పాటు గుర్తుంటుందని



వివరించారు. మన పురాణాలైన రామాయణ, మహాభారతాల్లో అప్పట్లోనే గొప్ప శాస్త్ర విజ్ఞానం దాగి ఉందనే విషయాన్ని పుస్తకాల ద్వారానే మనం ఈరోజు తెలుసుకోగలుగుతున్నామని, నేటి 'టెస్ట్ ట్యూబ్ బేబీ' వంటి ఆధునిక పద్ధతులు వేల ఏళ్ల క్రితమే భారతంలో ప్రస్తావించబడ్డాయని ఆయన గుర్తు చేశారు.పుస్తక పఠనం వల్ల ఇతరులను అర్థం చేసుకునే గుణం, విశ్లేషణాత్మక ఆలోచన పెరుగుతాయి.

క్రమం తప్పకుండా పుస్తకాలు చదివేవారు ఇతరుల కంటే మరో రెండేళ్లు ఎక్కువ కాలం జీవిస్తారని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.

విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయాల్లోని ఇతర పుస్తకాలను చదివినప్పుడే సంపూర్ణ విజ్ఞానాన్ని పొందుతారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, పుస్తక ప్రేమికులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరకట్నం తీసుకోవడం, ఇవ్వడం చట్టరీత్యా నేరం: ఆర్డీఓ ఎం.వి. రమణ.

- ఘనంగా 'పోషణ పక్వాడా' ముగింపు వేడుకలు.
- పిల్లల మేధో వికాసానికి పౌష్టికాహారమే పునాది: సిడిపిఓ బ్యూలా




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

సమాజంలోవరకట్న దురాచారాన్ని రూపుమాపాలని, కట్నం ఇవ్వడం మరియు తీసుకోవడం రెండూ నేరమని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ పేర్కొన్నారు.

గురువారం ద్వారకాతిరుమల ఎంపీడీవో కార్యాలయంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో 'వరకట్న నిషేధ చట్టం' పై అవగాహన మరియు 'పోషణ పక్వాడా' ముగింపు కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ బ్యూలా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ఆర్డీఓతో పాటు తహసీల్దార్ జి.వి. సుబ్బారావు, ఎంపీడీవో పి.వి.వి. ప్రకాష్, ఏపీఎం అరవిందమ్మ, ఎంఈఓ పి. వెంకట్రావు పలువురు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎం.వి. రమణ మాట్లాడుతూ.. 1961లో వరకట్న నిషేధ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ, 1982 మరియు 1986లలో చేసిన సవరణల ద్వారా ఈ చట్టాన్ని మరింత పటిష్టం చేశారని తెలిపారు. గ్రామ స్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రజలను చైతన్యపరిచి, కట్నాలు లేని వివాహాలుజరిగేలాప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

సిడిపిఓ బ్యూలా మాట్లాడుతూ..

ఆరు సంవత్సరాల లోపు పిల్లల శారీరక, మేధో వికాసానికి ఆ వయస్సులో అందించే పౌష్టికాహారమే కీలకమని వివరించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ.. గర్భిణీలు మొదటి నెల నుంచే పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బిడ్డ ఎదుగుదలకు అది పునాది వంటిదని సూచించారు.

కార్యక్రమ నిర్వహణలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు టి. మేరి, ఎం. లక్ష్మీరాజ్యం, కె. మణి చురుకైన పాత్ర పోషించారు. ఈ సదస్సులో ఎంఎస్కేలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో పాటు గర్భిణీలు, బాలింతలు మరియు కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా పోలేపల్లి పాఠశాల వార్షికోత్సవం

**దొనకొండ ఏప్రిల్ 23 జన సముద్రం :**

మండలంలోని పోలేపల్లి లో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నృత్యాలు మరియు సామాజిక అంశాలపై ప్రదర్శించిన స్కిట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మండల విద్యాశాఖ అధికారులు 1 ఎన్ సాంబ శివరావు 2 షేక్ అమీర్ దొనకొండ మరియు చందవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి వి రామాంజనేయులు, వై వి సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ మండలం లోని ఈ పాఠశాల కు మంచి గుర్తింపు ఉందని , పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. పోలేపల్లి గ్రామస్తులు బెజవాడ డేవిడ్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అతిథులకు భోజన సదుపాయం కల్పించారు.

కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాసు గారు ధన్యవాదాలు తెలిపారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం

**దొనకొండ ఏప్రిల్ 23 జన సముద్రం :**

మండలంలోని ఆరవెళ్లపాడు సెక్టర్ పెద్ద గుడిపాడుఅంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో భాగంగా సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ పిల్లలు ఫోన్ మరియు టీవీ కి దూరంగా ఉంచాలి అని జీరో టు త్రీ ఇయర్స్ పిల్లలు అభివృద్ధి ఈ వయసులోనే ఎక్కువ శాతం జరుగుతుంది అని పేర్కొన్నారు అలాగే జంక్ ఫుడ్ ను దూరం చేసి చిన్నారులకు సెల్ ఫోన్ ఇవ్వకుండా తల్లిదండ్రులు అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్యలు వారితో సమయం వెచ్చించాలని ఇంట్లో తయారు చేసుకునే ఆహారంలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని బయట ఆహారం చిన్నారులకు సెల్ ఫోన్ ఇవ్వకుండా తల్లిదండ్రులు అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్యలు వారితో సమయం వెచ్చించాలని తల్లిదండ్రులతో 0-3 సంవత్సరాల పిల్లలకు రాగి జావా రాగులతో ఆకుకూరలు కలిపి రొట్టె తయారు చేయించడం జరిగినదిఇంట్లో తయారు చేసుకునే ఆహారంలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని బయట ఆహారంలో ఊబకాయంహెల్తి ఫుడ్ పిల్లలకు అలవాటు చేయాలి అని ముఖ్యంగా ప్యాకెట్లలో ఉండే పదార్థాలు పిల్లలకు ఇవ్వకుండా ఉండాలి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జె రాణి ఏ పద్మ ఆయా ఆర్ అరుంధతి ఆశా కార్యకర్త వి జయంతి గ్రామాలలోని పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది



# మిస్సింగ్ కేసులో నిందితుల విచారణలో

## ఎస్సై పక్షపాత దోరణి వదలాలి పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేత

**శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం ఏప్రిల్ 23వ తేదీ 2026 జనసముద్రం న్యూస్**

అమడగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు యనమల గంగులప్ప, ఉపాధ్యక్షుడు టైలర్ నరసింహులు, మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగులప్ప మాట్లాడుతూ

పూలికుంటపల్లి గ్రామపంచాయతీ దూదరగుట్టపల్లి చెందినటువంటి మగ్రి మేకల ఈశ్వరప్ప గత ఆరు నెలల నుండి కనబడుటలేదని,

ఈ విషయమై ఈశ్వరప్ప తమ్ముడు దూదరగుట్టపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మగ్రిమేకల.శివశంకర్ గత పది రోజుల క్రితం తమకు మద్దెమ్మ గుడిపల్లి గ్రామానికి చెందిన నచ్చు శరత్ తండ్రి ఆనంద్, దూరగుట్టపల్లి గ్రామానికి చెందిన భూలోకం రాములప్ప కుటుంబ సభ్యులువారిపై అనుమానం ఉన్నదని

ఆమడగూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సదరు ఎస్ఐ గారు అనుమానం ఉన్న వ్యక్తులను నామమాత్రపు విచారణ చేసి ఫిర్యాదు చేసిన మా మీదనే మీరే చంపారు అని ఆరోపణ చేయడం ఏమైనా చర్య అని ఆవేశం వ్యక్తం చేశారు.




# వైభవంగా శ్రీవారి వైశాఖ ఉత్సవాలు: సర్వం సిద్ధం చేసిన దేవస్థానం.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు ఈవో వెల్లడి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైశాఖమాస తిరు కళ్యాణ ఏప్రిల్ 26 నుంచి మే నెల 3 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారన్నారు. 30న స్వామి వారి కళ్యాణం, ట్రస్ట్ బోర్డు ఏర్పాటు, మే 1న రథోత్సవ భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు దేవస్థానం యంత్రాంగం సర్వం సిద్ధం చేసిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం దేవస్థాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన ఉత్సవాల ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు .వేసవి ఎండల దృష్ట్యా భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లలో చలువ పందిళ్లు, ఫ్యాన్లు మరియు కూలర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వేచి ఉండే భక్తులకు క్యూ లైన్లలోనే నిరంతరాయంగా మంచినీరు, మజ్జిగ మరియు అల్పాహారం అందించేలా ప్రత్యేక బృందాలను నియమించారు. స్వామివారి కళ్యాణాన్ని వేల సంఖ్యలో భక్తులు వీక్షించేలా విశాలమైన గ్యాలరీలను, భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు.తోపులాటలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తుతో పాటు, దేవస్థాన సెక్యూరిటీ సిబ్బందిని సమన్వయం చేసినట్లు ఈఓ పేర్కొన్నారు.భక్తుల ఆరోగ్య రక్షణ కోసం వైద్య శిబిరాలను, అంబులెన్స్ సేవలను 24 గంటలూ అందుబాటులో ఉంచారు. ఉత్సవాల సమయంలో వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నప్రసాద వితరణ సమయాన్ని పెంచామని, కొండ పైకి వచ్చే భక్తుల కోసం అదనపు బస్సు సర్వీసులను కూడా పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు.



శ్రీవారి దివ్య కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చే భక్తులందరూ అధికారులకు, సిబ్బందికి సహకరించి, క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని ఈఓ వి.త్రినాథరావు కోరారు.

# ఘనంగా కూనవరం పాఠశాల వార్షికోత్సవం





**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 23/ జనసముద్రం న్యూస్ :**

మండలంలోని కూనవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయులు వై. వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు మరియు సామాజిక అంశాలపై ప్రదర్శించిన స్కిట్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే 1 నుండి 9వ తరగతి వరకు చదువులో ప్రతిభ కనబరిచిన వారికి మరియు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులకు హెచ్.ఎం. వై. వెంకన్న సొంతంగా సమకూర్చిన మెమెంటోలను అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మండపాక శ్రీను విద్యార్థులందరికీ భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శాంసన్, ప్రైమరీ హెడ్ మాస్టర్ కళ్యాణి, ఉపాధ్యాయులు రామకృష్ణ, అర్జున రావు, సురేంద్ర సింగ్, దుర్గారెడ్డి, భువనేశ్వరి, సుధాకర్, చంటి బాబు, రమాదేవి, సూర్య నారాయణమ్మ, వీరబాబు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుర్మా రావును పరామర్శించిన వల్లభనేని వంశీ మోహన్





**విజయవాడ రూరల్ (రామవరప్పాడు): జనసముద్రం ప్రతినిధి సురేష్**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాచమల్ల కుర్మా రావును మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరామర్శించారు. ఇటీవల కాలుకు తీవ్ర గాయం కావడంతో కుర్మా రావు శస్త్రచికిత్స చేయించుకున్నారు.

ప్రస్తుతం రామవరప్పాడులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను వంశీ మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కుర్మా రావు ఆరోగ్య పరిస్థితిపై వంశీ మోహన్ ఆరా తీశారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకుంటూ, త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం కుర్మా రావు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్న వంశీ మోహన్, ఆయనకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో రామవరప్పాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు సమ్మెట సాంబశివరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేతల రాకతో కుర్మా రావు నివాసం వద్ద సందడి నెలకొంది. పార్టీ ముఖ్య నాయకులు కూడా కుర్మా రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు.

# నీఖ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23**

రామాపురం మండలం, నల్లగుట్టపల్లి గ్రామం, జగనన్న కాలనీ కి చెందిన వేంపల్లి మస్తాన్ నీఖ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మాసన వెంకటరమణ, ఖాదర్ బాషా,శంకర్ రెడ్డి, సుభాన్,అమిర్, హుసేన్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా పోలేపల్లి పాఠశాల వార్షికోత్సవం



**దొనకొండ ఏప్రిల్ 23 జన సముద్రం :**

మండలంలోని పోలేపల్లి లో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నృత్యాలు మరియు సామాజిక అంశాలపై ప్రదర్శించిన స్కిట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మండల విద్యాశాఖ అధికారులు 1 ఎన్ సాంబ శివరావు 2 షేక్ అమీర్ దొనకొండ మరియు చందవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి వి రామాంజనేయులు, వై వి సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ మండలం లోని ఈ పాఠశాల కు మంచి గుర్తింపు ఉందని , పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. పోలేపల్లి గ్రామస్తులు బెజవాడ డేవిడ్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అతిథులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాసు గారు ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత అన్నదానం మరియు మజ్జిగ వితరణ





**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 23/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక రాజుపాలెం వద్ద గల నాలుగు బొమ్మల సెంటర్ నందు ఉన్న శ్రీ శిరిడి సాయి వసతి మందిరంలో హైదరాబాద్‌కు చెందిన కె. మహేందర్ రెడ్డి దాతచే 150 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేసవి ఎండలను దృష్ట్యా, పాదచారుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి మందిరం సభ్యులు పాల్గొన్నారు.

# నక్ష ప్రాజెక్టు ప్రక్రియపై చర్యలు చేపట్టాలి:-జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్, ఏప్రిల్ 23:**
నక్ష ప్రాజెక్టు ప్రక్రియపై ప్రత్యేక చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసి నివేదించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు.
గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి మునిసిపల్, ఏపీఎస్పీడీసీఎల్,బిఎస్ఎన్ఎల్, సర్వే , లీడ్ బ్యాంక్ ,ఆర్టీసీ తదితర శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నక్ష ప్రాజెక్టు అమలు ద్వారా నగరాలు, పట్టణాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిసాధ్యమవుతుందని భావించి భారత ప్రభుత్వం "నక్ష ప్రాజెక్టు" అనే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో అనంతపురం కూడా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కానున్న తరుణంలో సంబంధిత శాఖ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.
ముఖ్యంగా ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే నక్ష ప్రాజెక్టుకు రాష్ట్రంలో పది



పుర, నగర పాలక సంస్థలను కేంద్ర ప్రయోగాత్మకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నగరాలు మరియు పట్టణ భూములు స్థలాలపై కచ్చితమైన రికార్డుల తయారీ ప్రస్తుతం ఉన్న రికార్డుల నవీకరణ ద్వారా వివాదాలకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో జాతీయ జియో పరిజ్ఞానం ఆధారంగా పట్టణ ఆవాసాల్లో (భూ సర్వే) నక్ష పేరుతోకేంద్రంఈకార్యక్రమాన్నిరూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అమలులో ప్రభుత్వ స్థానిక సంస్థల ఖాళీ స్థలాలు భూముల లభ్యతపై స్పష్టత ఏర్పడి వాటిలో అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టేఅవకాశంఉంటుందన్నారు.
భవిష్యత్తు కాలంలో అందుబాటులోని ఖాళీ భూముల్లో ప్రజలకు గృహ వసతి కల్పించ వచ్చునని అందువల్ల క్షేత్రస్థాయిలోనక్ష ప్రాజెక్ట్ సర్వేపనితీరును వేగవంతం చేయాలని డిజిటల్ మ్యాపింగ్ ను పారదర్శకంగా చేపట్టాలని ఆయా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు.
కేంద్ర ప్రభుత్వ సర్వే సాంకేతి విభాగం ఎంపిక చేసిన పట్టణ, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లుతెలిపారు. ఆస్తి హక్కుల పత్రాలను సులభంగా పొందడం ఆన్లైన్ లోభూముల వివరాలను చూసుకోవడం , అలాగే త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్తు, టెలికం నెట్ తదితర లాంటివి డిజిటల్ ప్లాట్ ఫామ్ లు అనుసంధానంతో మున్సిపల్ సేవలను మరింతగా మెరుగుపరచడం ద్వారా ప్రజలు ప్రయోజనం పొందుటకు వీలుంటుందన్నారు.
ఈ సమావేశంలో అహుడా సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఏ ఎం సి ఎస్ సి రాజశేఖర్, ఆర్ ఎం ఆర్టీసీ శ్రీలక్ష్మి, ఎడి సర్వే విజయ సారథి, టెలికం జె.టి. ఓ. రామకృష్ణ నగర టి పిఓ ఇంచార్జ్ ఓంకార్ ఎల్డీఎం నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో రైతులకు న్యాయం చేయాలి.

- ప్రతి గింజను కొనుగోలు చేయాలి .
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి, రైతుల ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా బూర్గంపాడు మార్కెట్ యార్డులో రైతులు ధాన్యాన్ని కొనుగోలు ప్రారంభించి మరుసటి రోజు ధాన్యం కొనుగోలు నిలిపివేయడంరైతులకు ఇబ్బందులుఎదురవుతున్నాయని కలెక్టర్ కు వివరించి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని కోరారు. పంటను విక్రయించడానికి వచ్చిన రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సరైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి గింజకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలులో ఆలస్యం జరుగకుండా, పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. రైతుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని, రైతులకు న్యాయం జరిగే వరకు తాను రైతుల తరఫున పోరాడుతానని పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ పత్రాలు అందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 23**
మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగింది. నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే, మరోసారి తన సేవాభావాన్ని చాటిచెప్పారు.
ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన సహాయ పత్రాలను ఆయన అందజేశారు. వినాయక్ నగర్ డివిజన్



పరిధిలోని రేణుక నగర్ ఈస్ట్, కాకతీయ నగర్ ప్రాంతాలకు చెందిన వరలక్ష్మికి రూ. 2,00,000/- మరియు కే. లక్ష్మికి రూ. 1,10,000/- విలువైన ఎల్ఓసీ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద ఆదరణగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా సహాయం అందేలా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తులసి సురేష్, బాలకృష్ణ, సంపత్ యాదవ్, గౌస్ ఇమ్రాన్, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో హనీ ట్రాప్ గ్యాంగ్ గుట్టు రట్టు ఐదుగురు అరెస్ట్, 13 లక్షల నగదు స్వాధీనం

**జనసముద్రం న్యూస్ అనంతపురం, అర్బన్ ఏప్రిల్ 23:**
అనంతపురంలో హనీ ట్రాప్ పేరిట దోపిడీకి పాల్పడుతున్న గ్యాంగ్‌ను పోలీసులు బట్టబయలు చేశారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 13 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు, ప్రామిసరీ నోట్లు, కత్తులు స్వాధీనం చేసుకున్నారు.
జిల్లా డీఎస్పీ టి. శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది కాలంగా "లేడీ డాన్"గా పేరుపొందిన రంగమ్మ నాయుడు నేతృత్వంలో ఈ గ్యాంగ్ పనిచేస్తోంది.
ఈ ముఠాలో రాజేష్ నాయుడు, మల్లీశ్వరి, అనంతలక్ష్మి, ప్రకాష్ సభ్యులుగా ఉన్నారు.
నిందితులు వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ముందుగా ఫోన్ పరిచయాలు పెంచుకొని, అనంతరం తమ ఇళ్లకు పిలిపించేవారు. ఆ తరువాత ఏకాంత సమయంలో బాధితులపై దాడి చేసి, నగ్న ఫోటోలు, వీడియోలు తీసి బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.




మీడియా వివరాలు వెల్లడిస్తున్న అనంతపురం డిఎస్పి టి.శ్రీనివాసులు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు

ఈ కేసులో నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**ఇద్దరు సీఐలపై వేటు కర్నూలు విఆర్ కు బదిలీ**
నిందితులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో సీఐలు రాజేంద్రనాథ్, శ్రీహర్షలను కర్నూలు విఆర్‌కు బదిలీ చేశారు. పూర్తి విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

**సీనియర్ అధికారుల సమక్షంలో విచారణ**
నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకొని సీనియర్ అధికారుల సమక్షంలో విచారణ జరిపి మరిన్ని వివరాలు వెలికితీస్తామని తెలిపారు. బాధితులు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.
అపరిచితులతో పరిచయాలు పెంచుకునే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు పోలీసులు హెచ్చరించారు.

# ఒంటిమిట్ట పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23:**
ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం విజయవాడ మంగళగిరి చెందిన ఎన్.వి బి డి సి పి డిప్యూటీ డైరెక్టర్ టి. రామనాథరావు అకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ భావన రెడ్డి డాక్టర్ అరుణ జ్యోతి సహాయం మలేరియా అధికారి వెంకటరెడ్డి సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు ఎం పి హెచ్ ఓ రాధాకృష్ణారెడ్డి పి హెచ్ ఎన్ వెంకట్




సుబ్బమ్మ సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి ఆసుపత్రి



సిబ్బంది పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన సువర్ణరాజు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం ఎం నాగులపల్లి పంచాయతీకి చెందిన జనసేన పార్టీ నాయకుడు శివరామకృష్ణ వివాహ రిసెప్షన్ కు గురువారం గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల నాయకులతో కలిసి శివరామకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమంలో జనసేన పార్టీ మండల సీనియర్ నాయకులు తరగళ్ల శ్రీనివాసరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి కుమార్, గుణ్ణంపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు మురళీకృష్ణ, గోపాలపురం నియోజకవర్గం ఐటీ కన్వీనర్ సత్య కిరణ్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాండవుల మెట్ట ప్రాంతంలో పెద్ద పులి సంచారం



**తూర్పుగోదావరి/సీతానగరం (కోరుకొండ)/ ఏప్రియల్ 23/ జనసముద్రం న్యూస్ :**
రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ మండలం పాండవుల మెట్ట (కాపవరం) సమీపంలో పెద్ద పులి కదలికలు స్థానికంగా గురువారం కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పులిని బంధించేందుకు తక్షణమే బోన్లు ఏర్పాటు చేయాలని, నైట్ విజన్ ట్రాప్ కెమెరాల ద్వారా 24 గంటల నిఘా ఉంచాలని ఎమ్మెల్యే అటవీశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఫారెస్ట్ సిబ్బందితో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. పులి గత మూడు రోజులుగా ఆహారం తీసుకోలేదని, వేటాడే అవకాశం ఉన్నందున కోరుకొండ, సీతానగరం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని మరియు పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని అన్నారు.
ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,కుటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న చల్లా రాజారత్నం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 23:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 8వ వార్డు రూప్ లైన్ కాలనీకి చెందిన బండారు వెంకట్రావు కుమారుడి వివాహ మహోత్సవంలో మాచర్ల పట్టణ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం పాల్గొని, నూతన వధూవరులు తిరుపతి రావు, విజయలక్ష్మి ల ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లా రాజారత్నం తోపాటు తిరుమల కొండ నరసింహారావు, (తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కోశాధికారి) బత్తుల



దుర్గా, వేముల సాయి, తమిశెట్టి విరభద్రం, వాసు, వెంకటేష్, పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**మొగల్తూరు ఏప్రిల్ 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు గురువారం ఉదయం ఆలయ అర్చకులు వాడపల్లి గోపాల మూర్తి, వాడపల్లి పవన్ ఆధ్వర్యంలో బాబా వారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవముగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా వారి ఆలయంలో సామూహిక హారతి కార్యక్రమం నిర్వహించారు.
అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బాబా భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు తగిన పర్యవేక్షణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని బాబా ప్రసాదములు స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# ముగిసిన పోషణ పక్వాడ మహోత్సవాలు

**మొగల్తూరు ఏప్రిల్ 23**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
మొగల్తూరు ఐ సి డి ఎస్ కార్యాలయం నందు మరియు పాల్కమ్మ చెరువు స్కూల్ నందు పోషణ పక్వాడా కార్యక్రమం గురువారం నిర్వహించారు. సీ.డీ.పీ.ఓ. బి ఊర్మిళ మాట్లాడుతూ అక్కడ ఉన్న లబ్ధిదారులకి, గ్రామ పెద్దలు,అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బందికి, పోషణ్ పక్వాడ చివరి రోజు గురువారం అన్ని అంశాల గురించి ముఖ్యంగా పిల్లల బ్రెయిన్ డవలప్ మెంట్ ప్రెగ్నెంట్ నుండి డెలివరీ టైమ్ కి 25%, 0-6 ఇయర్స్ పిల్లలు కి 85% అభివృద్ధి అవు తుందినీ తెలిపారు. ప్రతి తల్లి గర్భిణీ సమయం నుండి సరియైన అవగాహనా ఆరోగ్యపు అలవాటు కలిగి ఉండడం వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్నినిర్మించవచ్చునని, అదే విదంగా పిల్లలలో స్క్రీనింగ్ టైమ్ తగ్గించాలి,పిల్లలతో తల్లితండ్రులు స్వేచ్ఛ ఆటలు ఆడటం కథలు చెప్పడం,జంక్ ఫుడ్ నివారించి, హోం ఫుడ్ కి ప్రాధాన్యత ఇవ్వాలి అని తెలిపారు. కుటుంబం ఆహరం తయారీలో పురుషులు భాగస్వామ్యం ఉండాలి అని,ఈ15 రోజులు మాత్రమే కాకుండా ఈ



అంశాలు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో జరిగే ప్రతి కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ కార్యక్రమం లోను మరియు గృహసందర్శనలలో లబ్ధిదారులుకి, గ్రామసభలలో ప్రజలకి అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ విజయ్ కుమారి శ్రీదేవి టీ. నాగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది. స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నరసాపురం పోలీస్ స్టేషన్లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

**నరసాపురం ఏప్రిల్ 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
నరసాపురం పట్టణ పోలీస్ స్టేషన్ను డీఎస్పీ మేక సుధాకర్ బుధవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్లోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను సీఐ యాదగిరిని అడిగి తెలుసుకున్నారు. బాధితులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించి, త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫిర్యాదిదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాదితుల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఇన్ టైంలో పూర్తి చేయాలని సూచించారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram